నవభూమి
www.navabhoomi.in
5 విజయవాడ
శనివారం
16 ı ఆగస్టు,2025

# సత్యనారాయణ పెయింట్స్ హార్డ్ వేర్స్ షోరూంను ప్రారంభించిన వేమిరెడ్డి సోదరులు



**నెల్లూరు,ఆగస్టు 15,(నవ భూమి)::**నెల్లూరు నగరంలోని సుబేదార్ పేటలో నూతనంగా ఏర్పాటు చేసిన సత్యనారాయణ పెయింట్స్ హార్డ్ వేర్స్ షోరూం ప్రారంభానికి ముఖ్య అతిథులుగా నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, మాజీ నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ లు,పెయింట్స్ పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొని.. సత్యనారాయణ పెయింట్స్ హార్డ్ వేర్స్ అధినేత గాదంశెట్టి వెంకటేశ్వర్లు, బంధుమిత్రులతో కలిసి అట్టహాసంగా సత్యనారాయణ పెయింట్స్ హార్డ్ వేర్స్ షోరూంని ప్రారంభించారు.సత్య నారాయణ పెయింట్స్%ఴ% హార్డ్ వేర్స్ షోరూం ప్రారంభానికి విచ్చేసిన ముఖ్య అతిథులందరికీ శాలువాలతో ఘనంగా సత్కరించి.. సత్య నారాయణ పెయింట్స్%ఴ% హార్డ్ వేర్స్ షోరూం అధినేత గాదంశెట్టి వెంకటేశ్వర్లు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వేమిరెడ్డి విజయభాస్కర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం నాడు పదిమందికి ఉపాధి కల్పించే విధంగా సత్యనారాయణ పెయింట్స్%ఴ% హార్డ్ వేర్స్ షోరూం ప్రారంభోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. అధినేత గాదంశెట్టి వెంకటేశ్వర్లు వ్యాపార రంగంలో దినందినం అభివృద్ధి చెంది.. ఇటువంటి షోరూంలు మరెన్నో ప్రారంభించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు,పలు వ్యాపారస్తులు, బంధుమిత్రులు తదితరులు, పాల్గొన్నారు.

## అమలాపురం ప్రెస్ క్లబ్‌లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**అమలాపురం ఆగస్టు15 నవభూమి ప్రతినిధి:** అమలాపురం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఘనంగా 79 స్వతంత్ర దినోత్సవ వేడుకలను అధ్యక్షులు కొండేపూడి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఏపీడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు మండేల బాబి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగనిరతిని గుర్తు చేసుకుంటూ దేశ పునర్మాణానికి అంకితం అవ్వాల్సిన అవసరం ఉందని దేశ సమైక్యత స్ఫూర్తిని మరియు రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ దేశాభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో? ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండేపూడి సత్యనారాయణ మాజీ అధ్యక్షులు రంబాల సత్యనారాయణ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఎండి బషీర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు అమలాపురం పాత్రికేయులు పాల్గొన్నారు.

## మేదరమెట్లలో టిడిపి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు



**మేదరమెట్ల, ఆగస్టు 15 (నవ భూమి)** మేదరమెట్ల గ్రామంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు మన్నె రామారావు ప్రధాన అతిథిగా పాల్గొన్నారు.మొదట ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, నేటి యువత స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను అనుసరించి దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను నిత్యం స్మరించుకోవాలని, దేశభక్తి ప్రతి పౌరుని రక్తనాళాల్లో ప్రవహించాలి అని రామారావు అన్నారు.మహాత్మా గాంధీ, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, సర్దార్ వల్లభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌తో పాటు అనేక మంది మహనీయులు దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి ఉద్యమాలు సాగించారని మన్నే రామారావు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మన్నే అంజయ్య,మన్నె యుగంధర్, బత్తిన శ్రీనివాసరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల వారసులకు ఘన సన్మానం



**మాడుగుల ఆగస్టు 16 నవ భూమి:** మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం లో ఎంపీపీ వెంకట రాజారాం ఆధ్వర్యం లో స్వాతంత్ర్య సమరయోధుల వారసులను ఘనంగా సన్మానించారు. స్వాతంత్ర్య సమరయోధుల పుట్టా అమరయ్య శెట్టి , ఎం నానా సాహెబ్ వరసులైన పుట్టా రెడ్డి, ఎం.హలిముల్లా లను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఎంపీపీ వెంకట రాజారాం మాట్లాడుతూ మన ప్రాంతం నుంచి స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన యోధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే స్వాతంత్ర్య పోరాటం లో పాల్గొన్న వీరుల కుటుంబాలను గౌరవించడం మన కర్తవ్యమని ఎంపీపీ సూచించారు.

## ఉత్తమ సేవలకు ఎంపిడిఓ అప్పారావుకు ప్రతిభా పురస్కారం

**మాడుగుల ఆగస్టు 16 నవభూమి:** మాడుగుల : 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత చేతులు మీదుగా మాడుగుల ఎంపిడిఓ కె.అప్పారావు అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియం లో శుక్రవారం ఉత్తమ ప్రతిభ పురస్కార అవార్డు అందుకున్నారు.జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఆధ్వర్యం లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో హెూం మంత్రి అనిత అవార్డు ను అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.అలాగే ఎంపిడిఓ కార్యాలయంలో టైపిస్ట్ గా పని చేస్తున్న చింతల సింహాచలం కూడా అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ వెంకట రాజారాం కార్యాలయ సిబ్బంది తదితరులు వీరిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు.



# ఉచిత బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోండి

**ఎమ్మెల్యే ఆనందరావు**

**అమలాపురం ఆగస్టు15( నవభూమి ప్రతినిధి)** :ఉచిత బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోండి స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు అన్నారు. శుక్ర వారం రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించిన స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణం సౌకర్యం బస్ కు శాసనస భ్యులు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ డిఆర్ఓ కె మాధవితో కలసి శుక్రవారం అమలాపురం



ఆర్టీసీ డిపో నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులుమాట్లా డుతూ జిల్లావ్యాప్తంగా మహిళలకు స్త్రీ శక్తి వర్తి స్తుందన్నారు, మహిళా అభ్యుదయానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు ప్రతి నెలా మహిళలకు ప్రయాణ సొమ్ము ఆదా అవుతుంద న్నారు ఈ పథక భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందన్నా రు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ వంటి ఐదు కేటగిరీలకు చెందిన బస్సుల్లో. ఆధార్, రేషన్ కార్డు, ఓటర్ ఐడీల లో ఏదో ఒకటి చూపించి కండక్టర్ జారీ చేసే జీరో ఫేర్ టికెట్ తో ప్రయాణించవచ్చు నన్నారు స్త్రీ శక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ఏపీ ఎస్ఆర్టీసీ యాజమాన్యం చర్యలు చేపట్టిందన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న బస్సులతో మొదలు పెట్టి, అవసరం మేరకు భవిష్య త్తులో కొత్త బస్సులు4 సమకూర్చుకోనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలి పారన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మెలకువలు పాటించాలనీ ఆర్టీసీ అధికారులకు సూచించారు. నాన్ స్టాప్ సూపర్ లగ్జరీ, ఏసీ బస్సులు, ఘాట్ రోడ్లలో తిరిగే



బస్ సర్వీసు ల్లో ఉచిత ప్రయాణం వర్తించదన్నారు.

ప్రయాణి కులకు ఏ విధమైన ఇబ్బం దులు కలగకుండా చర్యలు తీసుకోవాలని,అధికారులు సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. తల్లికి వందనం దీపం 2 తరువాత మహి ళలకు మూడవ పథకం స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం అన్నారు మహిళా ప్రయాణి కుల పట్ల సంస్థ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా నడు చుకోవాలన్నారు. డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి గుర్తింపు కార్డు చూపిన వెంటనే జీరో ఫెయిర్ టిక్కెట్టును అడ గాలని చార్జీ లేదని, ఉచి తంగా ప్రయాణించవచ్చు నన్నారు ఎక్కడా ఏవిధమై న ఫిర్యాదులు రాకూడదని స్పష్టం చేశారు. ట్రాఫిక్ సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఏ ఆటంకం లేకుండా చూడా లన్నారు. ఈ పథకం వలన ప్రభుత్వానికి, ఆర్టీసీకి మం చి పేరు వచ్చేలా అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొత్త మాధవి, నాయకులు మెట్ల రమణబాబు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

### దేశం కోసం ప్రాణాలు అర్పించిన

# మహనీయులను స్మరించుకోవాలి ?

**కలెక్టర్ మహేష్**

**అమలాపురం ఆగస్టు15 (నవ భూమి ప్రతినిధి)** స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలర్పించిన మహనీయులందరి నీ స్మరించు కుంటూ శిర స్సు వంచి నమస్క రించా లని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం అమలాపురం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి డిఆర్ఓ కే మాధవి లు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడు కలను పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఎగు రవేసి గౌరవ వందనాన్ని



స్వీకరించారు తొలుత కలెక్టరేట్ ప్రాంగణంలోని మహాత్మా గాంధీ అంబేద్కర్ కాంక్ష విగ్రహాలకు పూలమాలల లంకరించి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వేడుక మనకు కేవలం ఒక జాతీ య సెలవు దినం కాదనీ, మన గతాన్ని గుర్తు చేసు కుంటూ, వర్తమానాన్ని అంచనా వేసు కుంటూ, భవిష్యత్తు కోసం ప్రణా ళిక లు రూపొందించుకునే ఒక గొప్ప అవకాశం,గతాన్ని స్మరించుకుంటూ స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న గాంధీజీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సర్దార్ పటేల్ వంటి ఎందరో గొప్ప నాయకులను మనం నేడు తప్పనిసరిగా స్మరించు కోవాలని ఆనాటి ప్రజలు బ్రిటీష్ పాలన నుండి విముక్తి కోసం కలిసికట్టుగా పోరాడారని. వారి కలలు, ఆశయాలు మనం అనుభ విస్తున్న స్వేచ్ఛకు పునాదులు వేశాయన్నారు.

గడచిన 78 సంవత్సరాలలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని మనం ఎన్నో విజయాలు సాధిం చామన్నారు వ్యవసాయం, విజ్ఞాన శాస్త్రం, న్నారు. డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్వచ్ఛ భారత్ వంటి పథకాల ద్వారా దేశం మరింత ముందుకు సాగుతోందన్నారు. అయితే, ఇంకా ఎన్నో సవాళ్లు మన ముందు ఉన్నాయనీ. పేదరికం, నిరుద్యోగం, లింగ వివక్ష, పర్యావరణ సమస్య లు వంటి వాటిని మనం సమష్టిగా ఎదుర్కొనాల్సి ఉందన్నారు. కేవలం ప్రభుత్వం మాత్రమే కాకుండా, ప్రతి ఒక్క పౌరుడు ఈ సవాళ్లను అధిగమించడానికి తన వంతు కృషి చేయాలని సూచించారు. కొత్తగా నిర్మిత మవుతున్న నవ భారతదేశంలో ప్రతి పౌరు డు భాగం కావాలని. యువత తమ ప్రతిభను, శక్తిని దేశ నిర్మాణానికి ఉపయోగించాలన్నారు.మన పిల్లలకు నాణ్యమైన



విద్యను అందిం చి,వారికి మంచి భవిష్యత్తును ప్రసాదించాలన్నారు. నైపుణ్యా భివృద్ధి ద్వారా యువతకు ఉపాధి అవకా శాలను మెరుగుపరచాలన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించ డానికి పచ్చద నాన్ని పెంచడం, నీటిని సంరక్షించడం వంటి చిన్న చిన్న చర్యలతో మనం పెద్ద మార్పుకు నాంది పలకాల న్నారు. మన చుట్టూ ఉన్న ప్రజలకు సహాయం చేయ దం ద్వారా మానవత్వాన్ని చాటు కోవాలన్నారు భారత దేశం వివిధ సంస్కృతులు, భాషలు, మతాల కలయి కని ఈ వైవిధ్యమే మన బలమని. ఐక్యతతో మనం ఏదైనా సాధించగలమని. ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, దేశ సమగ్ర తను, అభివృద్ధిని కాపాడ టానికి పు నరంకితమవుదామన్నారు . ఈ కార్యక్రమంలో వికాస జిల్లా మేనేజర్ జి రమేష్, ఏవో కాశీ విశ్వేశ్వరరావు సమగ్ర శిక్ష మొబి లైజేషన్ అధికారి సుబ్రహ్మ ణ్యం రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### ఖాదర్ పూర్ ప్రాథమిక పాఠశాలలో

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**దేశం కోసం అలుపెరుగని పోరాటం చేసిన సమరయోధుల త్యాగమే మన స్వాతంత్రం దినోత్సవం**

**మర్రిపాడు నవభూమి న్యూస్:** ఖాదర్ పూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం కృష్ణకుమారి, చైర్మన్ హరి, గ్రామ సర్పంచ్ అన్నవరపు కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎల్ వి ప్రసాద్ ఖాదర్పూర్ బిపిఎం అన్వేష్ కుమార్, పూర్వ విద్యార్థి స్వాతి రెడ్డి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా మూడు రంగుల జాతీయ పతాకాన్ని ఎగరవేసి జాతీయ గీతం పాడి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచి అన్నవరపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ 1947 కు ముందు మన దేశం బ్రిటిష్ చేతిలో ఉందని ఎందరో సమరయోధులు త్యాగమే 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి మనకు స్వాతంత్రం వచ్చిన రోజు కాబట్టి మనమందరం కులం మతం భేదం లేకుండా ప్రతి ఒక్కరూ ఆగస్టు 15 ఒక పండగ లాగా చేసుకుంటున్నామని ఆయన అన్నారు అదేవిధంగా పంచాయతీ కార్యదర్శి ఎల్ వి ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ వారి చేతుల్లో బానిస లాగా, మనం తిండి తినాలన్న వాళ్ళను అడిగి తినాల్సిన పరిస్థితి ఏర్పడిందని మహాత్మా గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ ఎందరో సమరయోధులు ప్రాణాలు అర్పించి 1947 ఆగస్టు 15 మన స్వాతంత్రం వచ్చిందని ఆ రోజు మనమందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే దానికి సమరయోధులు కనుక విద్యార్థులు అందరూ కష్టపడి చదివి మంచి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అదేవిధంగా ఖాదర్పూర్ బిపిఎం అన్వేష్ కుమార్ మాట్లాడుతూ ఇండిపెండెన్స్, రిపబ్లిక్ డే మధ్య తేడా విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ హరి మాట్లాడుతూ ఖాదర్పూర్ పాఠశాలలో రిపబ్లిక్ డే అయితేనేమి, ఆగస్టు 15 దాతల సాయంతో ఒక పండగ వాతావరణం చేసుకుంటున్నామని ఈ సంవత్సరం కూడా ఖాదర్పూర్ బిపిఎం విద్యార్థులకు నోట్ బుక్స్ ప్యాడ్లు పెన్సిళ్లు ఎరేజర్లు, బలపాలు, పలకలు ఆయన చేతుల మీదుగా ఇవ్వడం జరిగిందని స్కూల్ తరఫున ధన్యవాదాలు కృతజ్ఞతలు అదేవిధంగా పూర్వ విద్యార్థి అయిన యరం రెడ్డి స్వాతి రెడ్డి విద్యార్థులకు స్వీట్లు, చాక్లెట్లు, విద్యార్థులకు ఇవ్వడం జరిగింది స్కూల్ తరఫున ఆయనను అడంగనే సరే రాలేకపోయినా కచ్చితంగా పంపిస్తానని చెప్పినందుకు చాలా ఆయనకు ధన్యవాదాలు కృతజ్ఞతలు అదేవిధంగా ఖాదర్పూర్ గ్రామంలో



ఘనంగా ఒక పండగ లాగా గ్రామస్తులు రావడంతో ఒక సందడి వాతావరణం ఏర్పడిందని తెలియజేస్తున్న ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గువ్వల పెంచల్ రెడ్డి, కొండ్రెడ్ రమణారెడ్డి, మాజీ సర్పంచ్ అంగన్వాడి ఉపాధ్యాయురాలు, జయమ్మ, చిన్నబతుడు, పాఠశాల ఆయా కుమారి పులివర్తి దనమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## స్త్రీ శక్తి బస్సు పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



**మాడుగుల-నవభూమి :** నియోజక వర్గం లోని కె.కోటపాడు మండల కేంద్రం లో శుక్రవారం నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి స్త్రీ శక్తి బస్సు పథకాన్ని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన బస్సులో కోటపాడు నుంచి అనకాపల్లి వరకు ప్రయాణించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఈ పథకాన్ని నేటి నుంచి కూటమి ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది అని అన్నారు.ఈ పథకాన్ని మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఉచిత బస్సు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఆర్టీసీ అధికారులు , కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## మండల కేంద్రమైన పలు ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఏఎస్ఐ నజీర్, తాసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్**



**మర్రిపాడు నవభూమి న్యూస్:** మండలంలో 79వస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనీల్ కుమార్ యాదవ్, పోలీస్ స్టేషన్ లో ఏఎస్సై నజీర్, ఎంపీడీఓ కార్యాలయంలోఎంపీడీఓ నాగేశ్వర ప్రసాద్, కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, జిల్లా పరిషత్ హైస్కూల్ లో ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, నందవరం మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, పశు సంవర్ధక శాఖ ఆసుపత్రిలోప్రాంతీయ వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ జయచంద్ర జెండాను ఆవిష్కరించి పుంగనూరు ఆవులను, పొట్టేళ్లను, కోడి పుంజుల ప్రదర్శన నిర్వహిం చారు.జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ పెత్తన సామి మరియు ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ బాలుర, బాలికల వసతి గృహాలలో వార్డెన్లు, మహమ్మద్ అలీ, సూర్యకుమారి జెండాను ఆవిష్కరించి జాతీయగీతాన్నిఆలపించారు. సాయిరామ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమర యోధుల వేష దారణలు పలువురిని ఆకర్పించా యి.అనంతరం స్వీట్లు, మిఠాయిలు పంచారు.తహసీల్దార్ అనీల్ కుమార్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు స్వీట్లు పంచారు.

## పాండురంగ గజ్జ పూజకు ఏర్పాట్లు పూర్తి

**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 15:** ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలోని చవట భీమవరం గ్రామంలో శ్రీ పాండురంగ అగ్నిగుండ మహెూత్సవం సందర్భంగా గజ్జ పూజ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాటు పూర్తి చేశామని నిర్వాహకులు ప్రభాకర్, మహేంద్ర తెలిపారు. గ్రామంలో గురువు ప్రభాకర్ నిరంజన్ ఆధ్వర్యంలో పందరి భక్తులు కోలాటం భజనలు భక్తిశ్రద్ధలతో నేర్చుకున్నారు. అగ్నిగుండం మహెూత్సవానికి ముందుగా నిర్వహించే గజ్జ పూజా కార్యక్రమం శుక్రవారం రాత్రి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధ్వజస్తంభం ఏర్పాటు విద్యుత్తులైటి ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు పాల్గొనే ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.





## డియంహెచ్‌ఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

**అనంతపురం ఆగస్టు 15 నవభూమి:** 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఆవరణం లో జిల్లా అధికారి డాక్టర్ ఈ బి దేవి జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఈ రోజు స్వేచ్ఛగా జీవించే అవకాశం మనకు లభించిందని తెలిపారు, ఈ స్వేచ్ఛ స్వతంత్ర భారతదేశంలో మనం అందరూ కలిసి జీవించాలని అలాగే ప్రభుత్వం మనకు కల్పించిన హక్కులను విధులను సక్రమంగా నిర్వర్తించాలని అప్పుడే మనం భాద్యత కలిగిన పౌరులుగా ఉన్నట్టు అని పేర్కొన్నారు. వైద్య శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఎంతో అనారోగ్యం తో బాధపడుతున్న ఆపదసమయం లో ఉన్న వారికి వైద్యం అందచేసే అవకాశం మనకు ఉంటుందని అన్నారు. రాబోవు రోజుల్లో వైద్య సిబ్బంది ప్రభుత్వం ద్వారా నాణ్యమైన వైద్య సేవలను అందించి ఉన్నత అధికారుల చేత అవార్డ్స్ పొందాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖ లో జిల్లా వ్యాప్తంగా వివిధ ఆరోగ్య కేంద్రాల్లో ఉత్తమ సేవలందించిన సిబ్బంది ని గుర్తించి వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ అనుపమ జేమ్స్, డాక్టర్ నారాయణస్వామి ,కార్యాలయ పరిపాలన అధికారి గిరిజా మనోహర్ రావు, ఎస్ ఓ మహ్మద్ రఫీ,ఎచ్ ఈ ఈఓ నాగరాజు,డెమో త్యాగరాజు ,ఆరోగ్య విద్యా అధికారి గంగాధర్, పి యం నాగన్న ,కమలాకర్ రాజు, తదితరులు పాల్గొన్నారు. .

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ





**అనంతపురం ఆగస్టు 15 నవభూమి:** స్థానిక రెండవ రోడ్డులోని వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం లో అనంతపురము మాజీ శాసన సభ సభ్యులు అనంతపురము వై.యస్.ఆర్.సి. పి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. కార్యక్రమాలలో భాగంగా గాంధీ మహాత్మ చిత్ర పటానికి పుష్పా నివాళులు అర్పించి అనంతరం జండా వందనం గావించారు. ఈ వేడుకలలో ఎమ్మెల్సీ మంగమ్మ అనంత నగర పాలక సంస్థ మేయరు వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కార్పొరేటర్లు, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. తదనంతరం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొని, ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలను తెలియజేశారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన జడ్పీ చైర్మన్ గిరిజమ్మ





**అనంతపురం ఆగస్టు 15 నవభూమి:** స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొని, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలతో నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మన స్వాతంత్ర్య భారతం, మన స్వేచ్ఛా జీవనం ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం. ప్రజలందరూ ఆ మహానీయుల అడుగుజాడల్లో, వారి ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యం క్రింద సిబ్బంది సేవలు గుర్తించి, ఉత్తమ సేవలు అందించిన 37 మందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శివశంకర్ పంచాయితీ రాజ్ డి.ఇ లు, కార్యాలయ పరిపాలనాధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 15:** ఆత్మకూరు మండలం , మున్సిపాలిటీ పరిధిలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డి.ఎస్.పి కార్యాలయంలో డిఎస్పి వేణుగోపాల్,,సిఐ కార్యాలయంలో గంగాధర్, ఆర్డీవో కార్యాలయలో ఆర్డీవో పావని జాతీయ జెండాలు ఎగం వేశారు. 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినారు. మున్సిపల్ చైర్పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, జెండా ఎగరవేసి వందనాలు స్వీకరించారు. అదేవిధంగా మండలంలో పాఠశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాలు ఎగరవేశారు. ఈ సందర్భంగా స్వతంత్ర దినోత్సవం గురించి చేసిన త్యాగాల గురించి తెలియజేశారు.









## కృష్ణుడు అవతారంలో ఆదేశ్ రాయ్



**ఉప్పలగుప్తం ( నవభూమి)** ఉప్పలగుప్తం ఎస్ యానం గ్రామానికి చెందిన అయితబత్తుల అజయ్ సింగ్ కుమారుడు నేడు కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణుడు అవతారం కనిపించారు తనకున్న పట్టు దలతో విద్య శిఖరాల ఎదగాలని స్థానిక శాసనసభ్యు లు అయితా బత్తుల ఆనందరావు, మెట్ల రమణబా బు, ఆముడా చైర్మన్ అల్లడి సోంబాబు, పొలమూరీ ధర్మపాల్, అయితా బత్తుల రాజశేఖర్, ఈతకోట నాగేశ్వరరావు అదేస్ రాయ్ ను అభినందించారు

### స్త్రీ శక్తి పథకం-ఉచిత బస్సు

# ప్రయాణంతో మహిళలకు గౌరవం

◆ మంత్రి ఎస్ సవిత





**జిల్లా గ్రంథాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

**అనంతపురం ఆగస్టు 15 నవభూమి:** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా కలెక్టర్ శివనారాయణ శర్మ జాతీయ పతాకమును ఆవిష్కరించి జెండా వందనం చేసి జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత ను గురుంచి తెలియజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ శాఖ నుండి అవార్డులు పొందిన జిల్లా అధికారి హెూదా లోఉత్తమ సేవలు అందించిన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. రమ కి అదే విధంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం లో డిప్యూటీ లైబ్రేరియన్ గా పనిచేయుచున్న పి కమ్మన్న కి ఉత్తమ గ్రంథాలయాధికారి గా అవార్డులు రావడం హర్షించదగ్గ విషయం వారు పెరడ్ గ్రౌండ్ నందు అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారంసాయంత్రం వారికీ జిల్లా గ్రంథాలయ సంస్థ ఉంద్యోగుల సంఘం తరపున ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ సందర్బంగా ఉద్యోగులు వారు చేసినప్పుడు సేవలను కోనియాడారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. రమ, డిప్యూటీ లైబ్రే రియన్ పి కమ్మన్న, సహా గ్రంథాలయాధికారి డి గోవిందప్ప, జి ఎం భాషా, గ్రంథాలయాధికారి కిరణ్, రామాంజినమ్మ జూనియర్ అసిస్టెంట్, జీవన, బాలచంద్ర, ముత్యాలమ్మ, ఉజ్జినేశ్వరి, శ్రీవిజయ, శ్రీమతి హేమమాలిని, ఇందిరమ్మ,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. సన్మాన కార్యక్రమం నందు నాయకులు ప్రతాపరెడ్డి, రవికుమార్ నాయుడు, శ్రీనివాసులు, రామాంజినేయులు,జయరాం, విజయభాస్కర్,గోవిందు, కిష్టా, శంకర్, మల్లికార్జున, ప్రసాద్, గంగాధర్, వీరన్నారాయణరెడ్డి లు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**అనంతపురం ఆగస్టు 15 నవభూమి:** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా కలెక్టర్ శివనారాయణ శర్మ జాతీయ పతాకమును ఆవిష్కరించి జెండా వందనం చేసి జాతీయ గీతం ఆలపించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత ను గురుంచి తెలియజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ శాఖ నుండి అవార్డులు పొందిన జిల్లా అధికారి హెూదా లోఉత్తమ సేవలు అందించిన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. రమ కి అదే విధంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం లో డిప్యూటీ లైబ్రేరియన్‌గా పనిచేయుచున్న పి కమ్మన్న కి ఉత్తమ గ్రంథాలయాధికారిగా అవార్డులు రావడం హర్షించదగ్గ విషయం వారు పెరడ్ గ్రౌండ్ నందు అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం వారికీ జిల్లా గ్రంథాలయ సంస్థ ఉంద్యోగుల సంఘం తరపున ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ సందర్బంగా ఉద్యోగులు వారు చేసినప్పుడు సేవలను కోనియాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. రమ, డిప్యూటీ లైబ్రే రియన్ పి కమ్మన్న, సహా గ్రంథాలయాధికారి డి గోవిందప్ప, జి ఎం భాషా, గ్రంథాలయాధికారి కిరణ్, రామాంజిన మ్మ జూనియర్ అసిస్టెంట్, జీవన, బాలచంద్ర, ముత్యాలమ్మ, ఉజ్జినేశ్వరి, శ్రీవిజయ, శ్రీమతి హేమమాలిని, ఇందిరమ్మ,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. సన్మాన కార్యక్రమం నందు నాయకులు ప్రతాపరెడ్డి,రవికుమార్ నాయుడు, శ్రీనివాసులు, రామాంజినేయులు,జయరాం, విజయభాస్కర్,గోవిందు, కిష్టా, శంకర్, మల్లికార్జున, ప్రసాద్, గంగాధర్, వీరన్నారాయ ణరెడ్డి లు పాల్గొన్నారు.

### పోరాట యోధుల త్యాగాలను

# నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి?

**అమలాపురం ఆగస్టు 15(నవ భూమి ప్రతినిధి)** స్వతంత్ర సమరయోధుల పోరాటాల వారు త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవాసమరయోధుల పోరాటాల త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి అమలాపురం ఆగస్టు నవ భూమి ప్రతినిధి స్వతంత్ర సమరయోధుల పోరాటాల వారు త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర కార్మిక మంత్రులు వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం అమలాపురం జిల్లాస్థాయిలో స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేసి పోలీస్ గౌరవ వందనం పోలీసు బలగాల ఎన్సిసి స్కౌట్ విద్యార్థుల త్రివిధ దళాలను గౌరవ వందనం స్వీకరించి స్వేచ్ఛాయుతానికి స్నేహంగా శాంతికొపోతలను ఎగరవేశారు దేశం కోసం ప్రాణాలు అర్పించిన స్వతంత్ర సమరయోధుల కు శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల పోరాటాల వారు త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సమరయోధుల పోరాట ఫలితం భారత అవని విముక్తి పొందిన పవిత్ర దినమే ఈ మన స్వాతంత్ర దినోత్సవం అని మంత్రి సుభాష్ పేర్కొన్నారు? ఈ వేడుకల్లో ఆపరేషన్ సింధూర్ విజయోత్సవాన్ని ప్రతి భింభించేలా సాంస్కృతిక గేయ నృత్య ప్రదర్శనలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి ఫోర్ అనార్తుల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు నిర్వహణ వాట్సప్ గవర్నమెంట్ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ తల్లికి వందనం నిర్వహించిన కార్యక్రమాలు ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయి పలు సాంస్కృత ప్రదర్శనలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మొదటి స్థానంలో ద్వితీయ స్థానంలో సెయింట్ జోసెఫ్ స్కూలు నిలిచిందని 14 విభాగాల సకటాల ప్రదర్శనలో జిల్లా ఆర్థిక గణాంక శాఖ రూపొందించిన పి4 సెగటానికి మొదటి బహుమతి స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ రూపొందించిన అన్న క్యాంటీన్ ఎగటానికి రెండో స్థానం లభించిందని కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ విభాగానికి మూడో స్థానం జివస్డబ్ల్యూఎస్ శాఖ రూపొందించిన వాట్సాప్ గవర్నమెంట్ మనమేత్ర యాప్ సగటానికి నాలుగో స్థానం లభించిందని అనంతరం 74 ప్రభుత్వ ప్రైవేటు విభాగాల్లో వివిధ నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన సుమారు 340 మందికి ప్రశంసా పత్రాలను మంత్రి సుభాష్ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి జిల్లా ఎస్పీ బి కృష్ణారావు డిఆర్ఓ కొత్త మాధవి ఆర్డివోలు పి శేఖర్ డి అఖిల బహుమతి ప్రధానోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి



అధికారులు కలెక్టర్ రెవిన్యూ సిబ్బంది ఆయా స్కూల్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారుఅమలాపురం జిల్లాస్థాయిలో స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేసి పోలీస్ గౌరవ వందనం పోలీసు బలగాల ఎన్సిసి స్కౌట్ విద్యార్థుల త్రివిధ దళాలను గౌరవ వందనం స్వీకరించి స్వేచ్ఛాయుతానికి స్నేహంగా శాంతికొపోతలను ఎగరవేశారు దేశం కోసం ప్రాణాలు అర్పించిన స్వతంత్ర సమరయోధుల కు శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల పోరాటాల వారు త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సమరయోధుల పోరాట ఫలిత మే భారత వని విముక్తి పొందిన పవిత్ర దినమే ఈ మన స్వాతంత్ర దినోత్సవం అని మంత్రి సుభాష్ పేర్కొన్నా రు ఈ వేడుకల్లో ఆపరేషన్ సింధూర్ విజయోత్సవాన్ని ప్రతి భింభించేలా సాంస్కృతిక గేయ నృత్య ప్రదర్శనలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి ఫోర్ అనార్తుల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు నిర్వహణ వాట్సప్ గవర్నమెంట్ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ తల్లికి వందనం నిర్వహించిన పలు కార్యక్రమాలు ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయి పలు సాంస్కృత ప్రదర్శనలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మొదటి స్థానంలో ద్వితీయ స్థానంలో సెయింట్ జోసెఫ్ స్కూలు నిలిచిందని 14 విభాగాల సకటాల ప్రదర్శనలో జిల్లా ఆర్థిక గణాంక శాఖ రూపొందించిన పి4 సెగటానికి మొదటి బహుమతి స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ రూపొందించిన అన్న క్యాంటీన్ శాఖ టానికి రెండో స్థానం లభించిందని కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ విభాగానికి మూడో స్థానం జివస్డబ్ల్యూఎస్ శాఖ రూపొందించిన వాట్సాప్ గవర్నమెంట్ మనమేత్ర యాప్ సగటానికి నాలుగో స్థానం లభించిందని అనంతరం 74 ప్రభుత్వ ప్రైవేటు విభాగాల్లో వివిధ నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన సుమారు 340 మందికి ప్రశంసా పత్రాలను మంత్రి సుభాష్ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి జిల్లా ఎస్పీ బి కృష్ణారావు డిఆర్ఓ కొత్త మాధవి ఆర్డివోలు పి శేఖర్ డి అఖిల బహుమతి ప్రధానోత్సవం చేశారు

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



**మాడుగుల ఆగస్టు 16 నవ భూమి::** నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాడుగుల తహసీల్దార్ కార్యాలయం లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం పోలీస్ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ సమరయోధుల స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ , దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఎందరో మహానుభావుల త్యాగాలతో స్వాతంత్ర్యం వచ్చిందని చెప్పారు. అలాగే ప్రపంచంలోనే అగ్రగామి దేశం గా భారత్ ఉండటం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ కె.రమాదేవి , మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు , టీడీపీ మండల అధ్యక్షులు నందారపు సన్యాసి నాయుడు , మండల కార్యదర్శి పుప్పాల రమేష్ , ప్రభుత్వ అధికారులు , కూటమి నాయకులు కార్యకర్తలు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార శాఖ ఉత్తమ పి.ఆర్.ఓగా సూర్యనారాయణరెడ్డి

**ఉత్తమ టైపిస్ట్‌గా కె.దామోదర్ రెడ్డి**
**ఉత్తమ ఫోటోగ్రాఫర్ లుగా కె.కోటప్ప, కె.కిరణ్ బాబు**
**79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా అవార్డుల ప్రదానం**





**అనంతపురం, ఆగస్టు 15 నవ భూమి:** అనంతపురం సమాచార పౌర సంబంధాల శాఖ(డీ.ఐ.పీ.ఆర్.ఓ)కార్యాలయంలో పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా పనిచేస్తున్న వి.సూర్యనారాయణరెడ్డికి జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు లభించింది. అలాగే డీ.ఐ.పీ.ఆర్.ఓ కార్యాలయంలో పనిచేస్తున్న టైపిస్ట్ కె.దామోదర్ రెడ్డి, ఫోటోగ్రాఫర్లు కె.కోటప్ప, కె.కిరణ్ బాబులకు కూడా ఉత్తమ అవార్డులు లభించాయి. అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం నిర్వహించిన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిపయ్యావుల కేశవ్ చేతుల మీదుగా అవార్డులను వారు అందుకున్నారు. ఉత్తమ అవార్డులు అందుకోవడం పట్ల ఐ.అండ్.పీఆర్ డీ.ఐ.పీ.ఆర్.ఓ ఏ.బాలకొండయ్య, డిపిఆర్ఓ వెంకటరమణ, ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్, తదితరులు పీఆర్ఓ, టైపిస్టు, ఫోటోగ్రాఫర్లను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలపగా, అందుకు డీ.ఐ.పీ.ఆర్.ఓ, డిపిఆర్ఓ, ఏపీఆర్వోలకు పీఆర్ఓ, టైపిస్టు, ఫోటోగ్రాఫర్లు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మానవత్వం చాటుకున్న ఉపాధ్యాయుడు

**రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం.. విద్యార్థికి ఆర్థిక సహాయం**



**నందవరం, ఆగష్టు 15 (నవభూమి):** నందవరం మండలంలోని కనకవీడు గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి వడ్డేప్రకాష్ వర్షాకాలం కావడం తో మిద్దెపై నుంచి కాలు జారి కిందపడ్డా డు. దీంతో ఎడమ చేయి ఫ్యాక్చర్ అవడంతో నొప్పితో బాధపతున్నాడు. కూలినాలి కొరకు వలస వెళ్లిన తల్లిదండ్రులు అందుబాటులో లేకపోవడంతో అదే గ్రామానికి చెందిన తన గురువు స్కూల్ అసిస్టెంట్ నాగేంద్రకుమార్ తక్షణమే స్పందించి విద్యార్థికి ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నాడు. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**బాపట్ల - నవభూమి :** 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బాపట్ల పురపాలక సంఘ కార్యాలయం లో మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ వేడుకల లో బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో యోధుల ప్రాణత్యాగ ఫలితమే ఈ స్వాతంత్ర్యం అని,ప్రజాస్వామ్యం, స్వేచ్ఛను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని గుర్తు చేసారు.గత వీరుల త్యాగాలను స్మరిస్తూ మనదేశాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం విధుల లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి శాసనసభ్యులు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ వేడుకలు లో పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు






**బాపట్ల – నవభూమి:** బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా యాజ2మాన్యం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు, సెక్రటరీ మానం నాగేశ్వరావు, కోట బ్రహ్మయ్య ట్రెజరర్, కళాశాల సిబ్బంది, ఈ సందర్భంగా సొసైటీ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణ త్యాగాలు పోరాటాలు వీరుల బలిదానంతో స్వాతంత్ర ఫలితాలు అందుకున్నామని కళాశాల ప్రెసిడెంట్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఎన్సిసి విద్యార్థులు విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

## త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేసిన జిల్లా కలెక్టర్



**బాపట్ల – నవభూమి :** ఎంతోమంది ప్రాణత్యాగాలు, పోరాట వీరుల బలిదానంతోనే స్వాతంత్ర్య ఫలాలు అందుకున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా శుక్రవారం స్థానిక కలెక్టరేట్ పై జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ ఎగురవేశారు. త్రివర్ణ పతాకానికి ఆయన సెల్యూట్ చేసిన తదుపరి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు.

నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. ఎంతోమంది త్యాగాల చేత, ప్రాణాలు అర్పించడం చేత, వారు సర్వాన్ని కోల్పోవడం ద్వారా ఒక వలస సామ్రాజ్యవాద ప్రభుత్వం చేతి నుండి మనం స్వాతంత్ర్యాన్ని పొందామని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం పొందిన తర్వాత స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నామని అన్నారు. మనం మన స్వదేశీ ప్రభుత్వంలో ఎవరిమీద ఆధారపడకుండా, స్వతంత్రంగా,ఆర్థికంగా ఎంతో బ్రహ్మాండమైన పురోగతిని సాధిస్తున్నామని ఆయన తెలిపారు. సైనికపరంగా, విదేశీ విధానాల పరంగా మనం ప్రపంచ దేశాలతో ఎంతో బ్రహ్మాండంగా వ్యవహరిస్తున్నామని ఆయన అన్నారు. మనకు స్వాతంత్ర్యం రావడానికి ఎంతో మంది మహనీయుల ప్రాణ త్యాగాల గాధలను పెద్దవాళ్లు,చిన్న పిల్లలు కు తెలియజేయాలన్నారు. మన స్వాతంత్ర్య సమరయోధులు ఎంతో త్యాగధనులు అని ఆయన అన్నారు. అభివృద్ధి సంక్షేమాలకు అందరం పునరంకితులమవుదామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి మల్లికార్జున రావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సీఐగా సీఐ హరికృష్ణకు ప్రశంస



**బాపట్ల – నవభూమి :** బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న బాపట్ల రూరల్ సర్కిల్ సీఐ హరికృష్ణ ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,జిల్లా ఎస్పీ తుషార్ దూడి,జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ,చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రసాద్‌కు ప్రశంస పత్రాన్ని అందజేసే అభినందనలు తెలిపారు.

## స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ వి.టి ప్రసాద్‌కు ప్రశంస



**బాపట్ల – నవభూమి:** జిల్లాలోని చందోలు పోలీస్ స్టేషన్ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వి. టి ప్రసాద్ కు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ జిల్లా ఎస్పీ తుషార్ దూడి, జిల్లా కలెక్టర్ జే వెంకట మురళి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రసాద్ కు ప్రశంస పత్రాన్ని అందజేసే అభినందనలు తెలిపారు.

## బండ్రెడ్డి గోపికి ప్రశంసా పత్రం





**బాపట్ల – నవభూమి :** ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కాలేజీ లో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ దూడీ, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, చీరాల ఎమ్మెల్యే కొండయ్యలు చేతుల మీదగా ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ చేసిన సేవ కార్యక్రమాలను గుర్తించి అధ్యక్షుడు బండ్రెడ్డి గోపికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి జోగి సువర్ణరాజు, సలహాదారుడు నందిపాటి శ్రీరామ్ సునీల్, సభ్యులు భీమా కోటేశ్వరరావు, విన్నకోట శ్రీనివాసరావు, మద్దిబోయిన గోపి,బండ్రెడ్డి అంకమ్మరావు,బండి శ్రీనివాసరావు, పవన్ కుమార్,తన్నీరు గోపి,ఉన్నారు.

### మహిళ మెడలోని పుస్తెలతాడు చోరీ

**కోటబొమ్మాళి–నవభూమి:** సంతబొమ్మాళి మండలం బడే నర్సాపురం గ్రామానికి చెందిన బొమ్మాళి దాలమ్మ మెడలోని రెండు తులాల బంగారం పుస్తెలతా డును గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. పోలీసులు, దాలమ్మ ఇంటి సామగ్రి కోసం గురువారం సాయంత్రం కోటబొమ్మాళి బ జారుకు వచ్చింది. తిరిగి ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండ గా.. ద్విచక్రవాహనంపై గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి ఆమె మెడలోని పుస్తెలతాడును తెంపుకుని పారిపో యారు. లబోదిబో మంటున్న దాలమ కేకలు అటుగా తన సిబ్బందితో వస్తున్న ఎస్ఐ వంగపండు సత్యనారాయణ విని అక్కడి చేరుకుని విషయం తెలుసు కున్నారు.

## నిజాంపట్నంలో మాజీ సైనికుల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా తాండ్ర

**బాపట్ల – నవభూమి :** రేపల్లె నియోజవర్గం నిజాంపట్నం మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజలకు ఆయన నస్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు

నిజపట్నం అసోసియేషన్ అధ్యక్షులు షేక్ సుల్తాన్ మెహబూబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ మాజీ సైనికుల అసోసియేషన్ రాష్ట్రంలోనే పటిష్టమైన నాయకత్వం, క్రమశిక్షణ కలిగిన అసోసియేషన్ అని కొనియాడారు. మాజీ సైనికుల సమస్యలను వీలైనంత త్వరగా ను, సంపూర్ణంగాను పరిష్కరించ గలిగిన సీనియర్ మాజీ సైనికులను నాయకులు గా కమిటి ఏర్పాటు చేసుకోవటం సంతోష దాయకం అని తెలియ జేశారు. ఒక పటిష్టమైన రాష్ట్ర కమిటి గా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం ఏర్పాటు లో నిజాంపట్నం అసోసియేషన్ కమిటి సభ్యుల పాత్ర కూడా ఎనలేనిది అని కొనియాడారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క రాష్ట్ర కమిటి, భవిష్యత్తులో నిజాంపట్నం అసోసియేషన్ సభ్యులతో పాటు అవసరం ఉన్న ప్రతి అసోసియేషన్ కు మద్దతుగా నిలుస్తుంది అని తెలియ జేశారు. రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర, కోస్ట్ గార్డ్ అధికారులతోను మరియు నిజాంపట్నం సభ్యులతో ను కలిసి వార్ మెమోరియల్ కు పూలమాలలు వేసి అమర జవాన్లకు నివాళులు అర్పించి సెల్యూట్ చేశారు. నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు నజీర్ అహమ్మద్ ఉపాధ్యక్షులు బాలా శివా రెడ్డి లను నిజాంపట్నం సభ్యులకు పరిచయం చేసిన అనంతరం, నిజాంపట్నం అసోసియేషన్ అధ్యక్షులు షేక్ సుల్తాన్ మెహబూబ్ అభ్యర్ధన మేరకు ఎనబై సంవత్సరాలు పై బడిన సీనియర్ మాజీ సైనికులను దుశ్శాలువాలతో రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు కోస్ట్ గార్డ్ అధికారి అబ్దుల్ అక్బర్ తో కలిసి సన్మానించారు. నిజాంపట్నం అసోసియేషన్ అధ్యక్షులు షేక్ సుల్తాన్ మెహబూబ్ మాట్లాడుతూ, నిజాంపట్నం అసోసియేషన్ లో అన్ని రకాల సేవలు మాజీ సైనికుల కు మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు అందిస్తున్నట్లు తెలియ జేశారు.

అనంతరం జాతీయ గీతం జనగణమన తో కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో నిజాంపట్నం అసోసియేషన్ ఉపాధ్యక్షులు మహమ్మద్ గౌస్, సెక్రటరీ సుభాని, బాపట్ల జిల్లా అధ్యక్షులు నజీర్ అహమ్మద్, ఉపాధ్యక్షులు బాలా శివా రెడ్డి, రాష్ట్ర కమిటి సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణా రావు, జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, నిజాంపట్నం అసోసియేషన్ కమిటి సభ్యులు, మాజీ సైనికులు, వీర నారీమణులు వితంతువులు తదితరులు పాల్గొన్నారు.







## చీరాలలో స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

**గుర్తింపు కార్డుతో బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు**
**5 రకాల బస్సుల్లో రాష్ట్రం అంతా మహిళలకు ఉచితంగా ప్రయాణం**
**సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలుచేస్తున్నాం**
**సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించాము**
**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**







**బాపట్ల – నవభూమి :** సూపర్ సిక్స్ హామీలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రకటించిన హామీల్లో భాగంగానే నేడు స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని ఈ మేరకు చీరాల నియోజకవర్గం మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి, ఉచిత ప్రయాణానికిగా జీరో ఫేర్ టికెట్ ను జారీ చేశారు. మంత్రి మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఆ హామీల్లో భాగంగా స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించామని, గుర్తింపు కార్డు కలిగిన మహిళలు ఐదు రకాల ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రం అంతటా ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. ప్రస్తుతం ఆర్టీసీలో ఉన్న 74% బస్సులను ప్రత్యేకంగా స్త్రీ శక్తి పథకానికి కేటాయించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1,000 కొత్త బస్సులను కొనుగోలు చేశామన్నారు. 13 లక్షల కిలోమీటర్లకు పైగా ప్రయాణించిన పాత బస్సులను మార్చామని మంత్రి వెల్లడించారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పి, ఐదేళ్లలో ఆర్టీసీని సర్వనాశనం చేశారని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో బస్సులకు సరైన మెయింటెనెన్స్ లేక ప్రయాణం మధ్యలో ఆగిపోయిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రయాణికులు ఇబ్బందులు పడిన ఏకైక ప్రభుత్వం జగన్మోహన రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ప్రభుత్వమే అని మంత్రి విమర్శించారు.

## స్వాతంత్ర్య ఫలాలను అట్టడుగు నిరుపేదలకు అందించటమే లక్ష్యం

### రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**బాపట్ల – నవభూమి :** స్వాతంత్ర్య ఫలాలను అట్టడుగు నిరుపేదలకు అందించడం, తద్వారా పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యమని ఏపీ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవం శుక్రవారం స్థానిక బాపట్ల జిల్లా కేంద్రంలో జరిగింది. బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగిన వేడుకలు అంబరాన్ని అంటాయి. వేడుకలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. పోలీసుల నుంచి గౌరవ వందన స్వీకరించారు. పోలీసుల కవాతు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రాంగణంలో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. చిన్నారుల కేరింతలు, కరతాల ధ్వనులతో ఆ ప్రాంతం మారుమోగింది. దేశభక్తి గీతాలతో విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. జాతీయత, సంస్కృతులను చాటుతూ తొమ్మిది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఆలోచింప చేశాయి. జిల్లా అభివృద్ధిని చాటుతూ ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శన ప్రజలను ఎంతగానో ఆకర్షించాయి. తదుపరి స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులైన మరుప్రోలు శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వరమ్మ, యర్రం అన్నమ్మ, జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య కుటుంబ సభ్యురాలైన పింగళి రమాదేవి లను శాలువలు, పుష్పమాలలతో మంత్రి సత్కరించారు. వారికి అభివాదం చేసి బహుమతులు అందించారు. భారత సైన్యంలో అసువులు బాసిన అమర జవాన్ ల కుటుంబ సభ్యులైన షర్మిల బేగం, షేక్ అత్తరున్నీసా, సింగంశెట్టి నాగ సుజాత, రబియా బీబీ లకు ఇంటి నివేశన స్థలాలు మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఒక్కరికి మూడు గజాల చొప్పున స్థలాన్ని ఇస్తూ పత్రాలను అందించారు. జిల్లా సమగ్ర అభివృద్ధిలో పయనించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. అన్ని రంగాలలో బాపట్ల జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న నిరుపేదలను దారిద్రరేఖ దిగువ నుంచి పైకి తెచ్చేందుకు పి4 విధానాన్ని సమర్ధంగా అమలు చేస్తుందన్నారు. పి4 అమలులో రాష్ట్రంలోని బాపట్ల జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో అన్ని రంగాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జిల్లాలోని చేనేత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందన్నారు. కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డు లభించడంతో చేనేతల కష్టాలు తీరుతాయన్నారు. సూర్యలంక బీచ్ ను పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అన్ని రకాల ప్రణాళికలతో ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత, బాపట్ల, చీరాల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, ఎం ఎం కొండయ్య, ఏపీ చేనేత కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ సజ్జల హేమలత, జిల్లా ఎస్పీ తుషార్ దూడీ, ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, ప్రముఖులు, విద్యార్థులు, పాల్గొన్నారు.









## ఘనంగా వైసిపి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**బాపట్ల – నవభూమి :** 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బాపట్ల పట్టణంలోని రథం బజార్లో గల వై యస్ అర్ కాంగ్రెస్ పార్టీ వద్ద జాతీయ జెండాను పట్టణ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు ఆవిష్కరించారు. కార్యక్రమం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, రాష్ట్ర యూత్ కార్యదర్శి వీరారెడ్డి, బాపట్ల మండల అధ్యక్షులు చిన్నపోతుల హరిబాబు, బాపట్ల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరుప్రోలు ఏడుకొండల రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాల్యాద్రి, సీకే నాయుడు, ఇనపగళ్ళ రంగారావు, ఇమ్మడిశెట్టి శ్రీను, మాజీ కౌన్సిలర్ సయ్యద్ ఫీర్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు విద్య వైద్యం, ఉపాధి అవకాశాలు మెండుగా కల్పించినప్పుడే నిజమైన స్వాతంత్రం: చల్లా రామయ్య

**బాపట్ల – నవభూమి :** 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న జాతీయ జెండాకు వందనం చేసిన అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం అధ్యక్షులు, సంచారజాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య, బాపట్ల జిల్లా వైయస్సార్సీపీ కార్యాలయ మేనేజర్ కసుకుర్తి రంగయ్య లు కలిసి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చల్లా రామయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంలో ఉన్న ప్రధాని మోడీ మూడుసార్లు అధికారంలోకి వచ్చినా కూడా పేద విద్యార్థులకు సరైన విద్య వైద్యం, ఉపాధి అవకాశాలు, ఏ ఒక్క పథకం కూడా అందించకలేపోయారని అన్నారు. నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో మన మాజీ సీఎం జగనన్న పేద విద్యార్థుల కోసం అన్ని ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం ను ప్రవేశపెట్టి వారి భవిష్యత్తు పునాదులు వేశారని విద్యార్థులు క్షుణ్ణంగా ఇంగ్లీషులో మాట్లాడేంత అభివృద్ధి చేశారని, పేద ప్రజలకు వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ లాంటి ఎన్నో పథకాలు అమలుచేసి గ్రామ సచివాలయాలు వాలంటరీ వ్యవస్థల ద్వారా ఎన్నో పథకాలు అమలు చేసి ప్రజలకు దగ్గరయ్యారని ఈ పథకాలను చూసి ఇతర రాష్ట్రాల్లోని మేధావులు ఎన్నో అధ్యయనాలు చేసి అక్కడ కూడా కొన్ని పథకాల అమలు చేశారని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం కులమతాలకు అతీతంగా సంక్షేమ పాలన జరిపించాలని అప్పుడే నిజమైన స్వాతంత్రం లభిస్తుందని ఈ సందర్భంగా చల్లా రామయ్య తెలియ చేశారు. అనంతరం ప్రజలందరికీ ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



## మాజీ సైనికుల స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

**బాపట్ల – నవభూమి :** బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురం లోని మాజీ సైనికుల కార్యాలయం ఆవరణలో రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, విదేశీయుల నుంచి తెచ్చుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవటం లో సైనికుల పాత్ర ఎనలేనిది అని కొనియాడారు. స్వాతంత్ర్య సమర యోధుల బలిదానాలను గుర్తించుకుంటూ ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య సమర యోధుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ,పిలిచిన వెంటనే మాజీ సైనికుల కార్యాలయానికి విచ్చేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేసి, తమ అమూల్యమైన సందేశాలను సైతం అందించిన శాసన సభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షులు బంగారు బాబు, జనసేన ఇంచార్జి నామన శ్రీమన్నారాయణ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి ల ఆధ్వర్యంలో మాజీ సైనికులు బాపట్ల వేగేశన నరేంద్ర వర్మ రాజు తో పాటు బీజేపీ జిల్లా అధ్యక్షులు బంగారు బాబు జనసేన ఇన్చార్జి శ్రీమన్నారాయణ లను పుష్పగుచ్ఛాలు అందించి దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణా రావు, జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, జాయింట్ సెక్రటరీ పీటా సారధి, రాష్ట్ర కమిటి సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలా శివా రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, నాగేశ్వర రావు, అబ్దుల్ రజాక్, షేక్ కరిముల్లా, అదే రాఘవాదేవి, మేకా ఏడుకొండలు మొదలగు మాజీ సైనికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.







